మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 3.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 90 ‖ వెల (Price) రూ.6.50 | అమావాస్య

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మంగళవారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-28. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం తిథి: అమావాస్య ఉదయం 7-25 వరకు, తదుపరి భాద్రపద శుక్ల పాడ్యమి. నక్షత్రం: పూర్వఫల్గుణి రాత్రి 3-10 వరకు. వర్జ్యం: ఉదయం 9-16 నుంచి ఉదయం 11-05 వరకు. రాహుకాలం: పగలు 3-21 నుంచి సాయంత్రం 4-54 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-52 వరకు. అమృతకాలం: రాత్రి 8-00 నుంచి రాత్రి 9-48 వరకు.



## రియల్ హీరో సుభాన్

వరద బాధితులను కాపాడటంలో చేతులెత్తేసిన ఖమ్మం అధికారులు

వద్దని వారించినా.. ధైర్యంగా వెళ్లి 9 మందిని కాపాడిన జేసీబీ డ్రైవర్ › 3



## భారత్‌కు 'పారా' హుషారు › 12

ఒక్కరోజే 8 పతకాలు

సుమిత్, నితేశ్ పసిడి వెలుగులు

బ్యాడ్మింటన్‌లో నాలుగు మెడల్స్

ఫైనల్‌కు తెలంగాణ 'దీప్తి'







ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తాము సర్వస్వం కోల్పోయామని గోడు వెల్లబోసుకుంటున్న మహిళ. సర్కారు స్పందనారాహిత్యంపై ముఖ్యమంత్రిని మహిళలు నిలదీస్తుండగా.. అడ్డుకుంటున్న భద్రతాసిబ్బంది

# సీఎం నిలదీత.. మంత్రుల అడ్డగింత

**వాన, వరదతో రాష్ట్రం అస్తవ్యస్తం**

**33 మంది మృతి**

**సాయంలో సర్కారు విఫలం**

- వరద నిర్వహణలో సర్కారు వైఫల్యంపై బాధితుల తీవ్ర ఆగ్రహం
- పోలేపల్లిలో రేవంత్‌కు నిరసన సెగ.. మంత్రులకూ ముచ్చెమటలు
- వరద నష్టం 5,320 కోట్లు.. 275 చోట్ల గండ్లు.. నిలిచిన రాకపోకలు
- ప్రభుత్వ సహాయ చర్యలపై విమర్శలు.. కానరాని రెస్క్యూ టీములు
- పొంచి ఉన్న మరో అల్పపీడనం.. రాష్ట్రంలో ఐదురోజులు వర్షాలు



### కాంగ్రెస్‌కు ఓట్లేసి నిండా మునిగినం

జిల్లాలో ముగ్గురు మంత్రులు పేరుకే ఉన్నరు. వారి వల్ల మాకెలాంటి ఉపయోగమూ లేదు. వరదలు వస్తాయని ముందే అధికారులు వారికి చెప్పలేదా? చెప్తే వాళ్లు మమ్మల్ని ఎందుకు పట్టించుకోలేదు? వాళ్ల బంధువులో, వాళ్ల కుటుంబ సభ్యులో ఉంటే ఇట్లనే చేస్తారా? ఎలక్షన్లప్పుడు మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని.. ప్రజలకు కష్టాలు రాగానే కన్పించకుండా పోయేవాళ్లని అనవసరంగా ఎన్నుకున్నం. కాంగ్రెస్‌కు ఓట్లు వేసి నిండా మునిగినం.. మా బతుకుల్ని మేమే పాడు చేసుకున్నం. ప్రజలతో ఉండి, ప్రజల కోసం కష్టపడేటోళ్లని ఎన్నుకోకపోవడం మేం చేసిన తప్పు. అందువల్ల మాకే నష్టం జరిగింది.

**నసీమా, వెంకటేశ్వరనగర్ (ఖమ్మం)**

## మూడ్రోజులు నిద్ర పోలె!

- వరద పరిస్థితిపై సమీక్షిస్తూనే ఉన్న
- బీఆర్‌ఎస్ నాయకులు వచ్చి వరద సహాయ చర్యలు చేపట్టాలి: రేవంత్

## ప్రభుత్వ సాయం పది వేలు

- మృతుల కుటుంబాలకు 5 లక్షలు › 5
- నష్టపోయిన ప్రతి ఎకరాకు 10 వేలు
- జాతీయ విపత్తుగా ప్రకటించాలి: సీఎం

## మీరూ వద్దు .. మీ సాయం వద్దు


- లక్షల్లో నష్టపోతే.. ఇచ్చేది ముష్టి పది వేలేనా?
- ముగ్గురు మంత్రులున్నా ఒక్కరూ పట్టించుకోలె
- ఈతగాళ్లను పెట్టుకుని మేమే బయటపడినం
- ప్రసంగాలు, ప్రచారాలు కాదు.. సాయమేది?
- రేవంత్ పర్యటనలో బాధితుల ప్రశ్నల వర్షం
- ఓపెన్ టాప్ జీపులో పరామర్శయాత్రకు సీఎం
- ఆయన వెళ్లే రూట్లో చెత్త పారబోసి నిరసన
- పలుచోట్ల రోడ్డెక్కిన బాధితులు.. సర్కార్‌పై ఫైర్
- అడ్డుకున్న పోలీసులపైనా ఎదురుతిరిగిన జనం
- పరామర్శకు వచ్చిన మంత్రులనూ నిలదీత
- 'చచ్చాక వస్తే బాగుండేది కదా' అంటూ ఆగ్రహం

ఖమ్మం/సూర్యాపేట/కొటాల, సెప్టెంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు బాధితుల నుంచి నిరసన సెగ తగిలింది. బాధితులు అడుగడుగునా అడ్డుకోవడంతో ఏం చేయాలో పాలుపోని మంత్రులు, నేతలు బిక్కముఖం వేశారు. బాధితుల ప్రశ్నలకు జవాబులు చెప్పలేక నీళ్లు నమిలారు. మూడు రోజులుగా తిండీతిప్పల్లేకుండా, వరద నీటిలో బిక్కుబిక్కుమని గడుపుతుంటే తీరిగ్గా వచ్చిన ముఖ్యమంత్రి, మంత్రులపై బాధితులు విరుచుకుపడ్డారు. బాధిత కుటుంబాలకు రూ. 10 వేలు సాయం అందిస్తామని సీఎం చెప్పగానే వారిలో ఆగ్రహం మరింతగా కట్టలు తెంచుకుంది. 'మీరిచ్చే రూ. 10 వేలు వద్దు.. మీరూ వద్దు.. ఆ పది వేలకు ఒక్క సామాను కూడా రాదు' అంటూ ఖమ్మం మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ ముఖం మీదే తేల్చి › 5వ పేజీలో




## వరదపై సీఎం బురద రాజకీయం

- 9 సీట్లిచ్చిన ఖమ్మంలో 9 మందినైనా ప్రభుత్వం కాపాడలె
- ముగ్గురు మంత్రులున్నా ముంపు ప్రజలను పట్టించుకోలేదు
- రేవంత్ మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు › 2
- మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి: హరీశ్



## సర్కారుకు చేతగాకే ప్రాణనష్టం

- ఆగస్టు 27నే అప్రమత్తం చేసిన వాతావరణశాఖ
- ముందస్తు హెచ్చరికలున్నా ప్రభుత్వం మొద్దునిద్ర
- ఒక్క హెలికాప్టర్ రాలేదు, బోట్లనూ తెప్పించలేదు
- వరద సహాయ చర్యల్లోనూ విఫలం: కేటీఆర్ › 3

## ఆర్‌ఆర్‌ఆర్ కోసమే ప్రపంచ బ్యాంకుకు!

- పీపీపీ విధానంలో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు
- ఖరారైన 'దక్షిణ' అలైన్‌మెంట్.. 195 కి.మీ.కు పెరిగిన రోడ్డు
- ల్యాండ్ పూలింగ్ ద్వారా భూసేకరణ.. అందుకోసమే అప్పులు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగాన్ని కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర సర్కారు ఆధ్వర్యంలోనే నిర్మించాలని నిర్ణయించారు. ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో దీన్ని చేపట్టనున్నారు. సీఎం సూచనల ప్రకారం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో అధికారులు మార్పులు చేయగా, సీఎం ఆమోదం తెలిపారు. దీంతో దక్షిణభాగం రోడ్డు 189 కిలోమీటర్ల నుంచి 195 కిలోమీటర్లకు పెరిగింది. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం రోడ్డు నిర్మాణానికి భూసేకరణలో అడ్డంకులు › 7వ పేజీలో






రంగసముద్రం చెరువు ఆక్రమణలపై జనవరిలో నమస్తే తెలంగాణ ప్రచురించిన కథనం. ప్రస్తుతం నిండుకుండను తలపిస్తున్న రంగసముద్రం చెరువు

## రంగసముద్రానికి జలకళ

'నమస్తే తెలంగాణ' కథనంతో రియల్ చెర వీడిన చెరువు › 7




## రేవంత్ తీరుపై సుప్రీం అసహనం

ఉన్నత పదవుల్లో ఉన్నవారు సంయమనం పాటించాలంటూ వ్యాఖ్యలు › 10

ఓటుకు నోటు కేసు రెండు వారాలకు వాయిదా

## 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీం ఫైర్

- నిందితుడైనంత మాత్రాన ఇల్లు కూల్చేస్తారా?
- అక్రమ కట్టడమైనా చట్టాన్ని పాటించాల్సిందే › 10
- దోషిగా తేలినా కూల్చేయడం కుదరదు: ధర్మాసనం

## కాంగ్రెస్ వచ్చె.. 'కేన్స్' పాయె!

- గుజరాత్‌కు తరలిన సెమీకండక్టర్ల పరిశ్రమ
- రాష్ట్రానికి వచ్చినట్టే వచ్చి సంస్థ యూటర్న్
- బీఆర్‌ఎస్ హయాంలో భూమి కేటాయింపు
- ప్రభుత్వం మారాక సంస్థ పునరాలోచన
- సనంద్‌లో రూ. 3,300 కోట్ల పెట్టుబడి
- తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ యూనిట్‌తో సరి
- 5 పరిశ్రమల్లో నాలుగు గుజరాత్‌లోనే › 8